https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 12 | శనివారం సెప్టెంబర్ 16-2023 | https://vijayamdaily.com



# నేడు తుమ్మల జాయినింగ్..

- సమయం ఖరారు చేసిన సోనియాగాంధీ
- సోనియా, రాహుల్ సమక్షంలో చేరిక
- 17న ముఖ్యనాయకులు సభ వేదికపై చేరిక
- తుమ్మల క్యాంప్‌లో సంబరాలు.. పాత కాంగ్రెస్‌లో కనిపించని జోష్
- పదిహేను రోజుల ముందే చెప్పిన విజయం పత్రిక





(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్) మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారు. అందుకు గాను ముహూర్తం ఖారారైంది.. హైదరాబాద్ లో సీడబ్ల్యూసీ సమావేశం రెండు రోజుల పాటు జరగనున్న నేపథ్యంలో ఈనెల 16న ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ, సీడబ్ల్యూసీ సభ్యులు, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే హైదరాబాద్ రానున్నారు. ఈ మేరకు తుమ్మల నాగేశ్వరరావు పార్టీలో చేరే విషయాన్న రెండు తేదిలను సోనియాగాంధీ ముందు ఉంచగా,

మీగతా 6లో..

# విజయభేరితో ఎన్నికల కదనభేరి : రాయల

- ఈనెల 17న విజయభేరి సభకు భారీగా తరలిరండి: మల్లయ్య
- పాలేరు నియోజకవర్గం నుంచి 500 వాహనాలతో ర్యాలీ
- 18న గ్యారంటీ స్కీమ్ కార్డుల పంపిణి
- విలేకర్ల సమావేశంలో పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ మల్లయ్య



(కూసుమంచి-విజయంన్యూస్) హైదరాబాద్‌లో జరిగే విజయభేరి బహిరంగ సభతో ఎన్నికల కధనబేరి ప్రారంభమవుతుందని పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య తెలిపారు. ఈ నెల 17వ తారీఖున హైదరాబాద్ సిడబ్ల్యూసి ఆధ్వర్యంలో తుక్కుగూడా లో జరగనున్న కాంగ్రెస్ విజయభేరి సభకు పాలేరు నియోజకవర్గం నుండి భారీగా తరలి రావాలని కార్యక్రమ ఇంచార్జ్ పీసీసీ జనరల్ సెక్రటరీ కొండేటి.మల్లయ్య తెలిపారు.తోలుత కూసుమంచి మండలంలోని మల్లాయిగూడెం గ్రామంలో 18వ తారీఖున సిడబ్ల్యూసి ఇంచార్జ్ మల్లయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెల ప్రారంభించి జెండా ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. మల్లాయగూడెం గ్రామంలో కార్యక్రమం నిర్వహించే స్థలాన్ని కొండేటి. లింగయ్య స్థానికనాయకులుసందర్శించారు. అనంతరం కాంగ్రెస్ పార్టి ప్రవేశ పెట్టిన ముఖ్య పథకాలు హామీలకు సంబంధించిన గ్యారంటీ స్కీం కార్డులను మల్లాయగూడెం గ్రామంలో ఇంటిఇంటికి పంచనున్నట్లు తెలిపారు.

మీగతా 6లో..

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. మళ్ళీ గెలిచేది నేనే

- పేదల సొంత ఇంటి కల ను నెరవేర్చే గృహ లక్ష్మీ
- గృహలక్ష్మి పథకం మంజూరు పత్రాలు అందజేసిన మంత్రి పువ్వాడ.
- డబుల్ బెడ్ రూం ఇళ్లకు అదనంగా గృహ లక్ష్మీ పథకాన్ని అందిస్తున్నబీఆర్ఎస్ ప్రభుత్వం.
- నియోజకవర్గానికి 3వేలు.. రాష్ట్ర వ్యాప్తంగా 4లక్షల ఇళ్ల కోసం రూ.12వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వం
- వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. మళ్ళీ గెలిచేది నేనే.. మీ అందరికీ ఈ పథకం ను అందించే బాధ్యత నాదే..
- రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

మీగతా 6లో..



ఖమ్మం, సెప్టెంబర్ 15(విజయంన్యూస్): పేద వాడి సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ను తీసుకువచ్చిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం లో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహలక్ష్మీ పథక ఖమ్మం కార్పొరేషన్‌లోని 2, 3, 4, 8, 26వ డివిజన్లు, రఘునాథపాలెం మండలం బూడిదంపాడు, ఈర్లపుడి గ్రామాల లబ్ధిదారులకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంజూరు...

# జర్నలిజం ముసుగులోని అసాంఘిక శక్తులపై తరిమెద్దాం

**పవిత్రమైన జర్నలిజాన్ని కాపాడుకుందాం**

**జర్నలిస్టుల సమస్యలపై దేశవ్యాప్తంగా అక్టోబర్ 2న ఆందోళనలు**

**అధికారంతో అంటగాకే యూనియన్లకు మనుగడ లేదు**

**టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె విరాహత్ అలీ**



**ఖమ్మం,సెప్టెంబర్ 15(విజయంన్యూస్)**

పవిత్రమైన జర్నలిజం ముసుగులో పాత్రికేయ ప్రతి గౌరవాన్ని భంగం కలిగించే అసాంఘిక శక్తులకు తగిన గుణపాఠం చెప్పేందుకు మరో ఉద్యమం చేపట్టాల్సిన తరుణం ఆసన్నమైందని టియుడబ్ల్యు జె (ఐజెయు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె విరాహత్ అలీ అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన టి యు డబ్ల్యు జె ఐజెయు జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడ్తూ ఒక నాడు పోలీసులు అంటే భయపడే వారని ,ఇప్పుడు జర్నలిస్టుల అంటే భయపడే రోజులు వచ్చాయన్నారు.దీనికి ప్రధాన కారణం కొంతమంది అసాంఘిక శక్తులు మీడియా ముసుగు లో చేస్తున్న అరాచకాలు ప్రతినే నమ్ముకున్న నిజమైన జర్నలిస్టులకు అపవాదు వచ్చేవిధంగా తయారైందన్నారు.రెండు రోజుల క్రితం ఉమ్మడి సంగారెడ్డి జిల్లాలో 9మంది ముఠా జర్నలిస్టుల పేరుతో ఒక రైస్ మిల్లు యజమానిని బెదిరింపులకు గురిచేసిన సంఘటన జర్నలిస్టు ప్రతికే కళంకంగా మారిందన్నారు.ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో నిత్యం చోటుచేసుకుంటున్నాయని, ఇలాంటి అసాంఘిక శక్తులను నిరోధించకపోతే సమాజంలో జర్నలిజం ప్రతి మరింత భ్రష్టు పడే ప్రమాదం ఉందన్నారు.గతంలో ఒక ఊరు నుంచి జర్నలిస్ట్ పుట్టితే ఆ ఊరికి ఎంతో మెలు జరుగుతుందని ప్రజలంతా భావించే వారు కాని ఇప్పుడు జర్నలిస్టు వస్తున్నారంటే ప్రజలంతా పారిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.హైద్రాబాద్ లో గాని జిల్లా కేంద్రాల్లో గాని విలేఖర్ల సమావేశాన్ని ఏర్పాటు చేయాలంటే నిర్వహకులు భయపడే పరిస్థితి నేడు దాపురించిందన్నారు.నిజమైన మీడియాను బ్రతికించేందుకు మరో ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.కేవలం జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసమే కాదు మీడియా రంగాన్ని దెబ్బతే వాళ్ళపై కూడా ఉద్యమించకతప్పదన్నారు. పవిత్రమైన పాత్రికేయు ప్రతిని ఆగౌరవ పర్చే శక్తుల పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు అనేక కార్యక్రమాలను తీసుకరావాల్సిన అవసరం ఏర్పడిందన్నారు.

### అక్టోబర్ 2న దేశవ్యాప్తంగా ఆందోళనలు

జర్నలిస్టుల హక్కులు,సమస్యలపై అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున దేశవ్యాప్తంగా ఆందోళన చేసేందుకు ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపునిచ్చిందని ఆరోజు తెలంగాణ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టాలని విరాహత్ అలీ పిలుపు నిచ్చారు పాత్రికేయులకు న్యాయస్థానం అయిన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఎత్తివేసేందుకు, వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాలను రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టాలని పాట్నాలో జరిగిన జాతీయ కౌన్సిల్ సమావేశంలో తీర్మాణం చేయడం జరిగిందన్నారు. జర్నలిజంలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలనే ఉద్దేశ్యంతో రానున్న అక్టోబర్ 14న జాతీయ స్థాయిలో మహిళ సదస్సును ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు.రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు పంపిణీ చేయాలని,హెల్త్ కార్డులు అన్ని కార్పోరేట్ ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఇటీవల రాష్ట్ర కమిటీ ఇచ్చిన పోస్టు కార్డు ఉద్యమానికి మంచి స్పందన లభించిందని సుమారు పదివేల పోస్టుకార్డులు ప్రగతి భవనం కు చేరాయన్నారు.త్వరలో మారోరూపంలో ఉద్యమకార్యచరణకు పిలుపు నివ్వడం జరుగుతుందన్నారు.ఇళ్ళ స్థలాల విషయంలో స్థానిక ఎమ్మెల్యేలపై వత్తిడి పెంచాలని, వారి చొరవ వల్లనే సాధ్యం అవుతుందన్నారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు 2600మంది జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు,డబుల్ బెడ్ రూం ఇళ్ళు దక్కాయన్నారు.2018 వరకు జర్నలిస్ట్ హెల్త్ కార్డులు అద్భుతంగా పనిచేశాయని,ఆ తరువాత నుంచి కార్పోరేట్ ఆసుపత్రులు పట్టించుకోవడం లేదని అయితే త్వరలో ప్రభుత్వ ఉద్యోగులతోపాటు జర్నలిస్టులకు మెరుగైన నూతన హెల్త్ కార్డు విధానంను తీసుకరాబోతున్నారని ఈవిషయాన్ని రాష్ట్ర వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు తమ యూనియన్ ప్రతినిధి బృందానికి హామి ఇచ్చారన్నారు.ఎన్నికల నోటిఫికేషన్ ముందే ఈ కొత్త స్కీంను ప్రకటించే అవకాశం ఉందన్నారు. జర్నలిస్టుల కుటుంబాలకు హెల్త్ స్క్రీనింగ్ క్యాంపులు ప్రభుత్వం నిర్వహించబోతుందన్నారు.అదేవిధంగా జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేట్ విద్యా సంస్థల్లో ఫీజు రాయితీ కోసం డి ఇ వోలతో సర్కులర్ ను జారీ చేయించడం కంటే ప్రభుత్వం నుంచి జి వో జారీ చేయించేందుకు ప్రభుత్వం పై వత్తిడి పెంచుతామన్నారు.

### అధికారంతో అంటగాకే యూనియన్లకు మనుగడ లేదు

అధికారంతో అంటకాగే ఏ ట్రేడ్ యూనియన్ అయినా,ఉద్యోగ సంఘాలు అయినా మనగడ సాగించలేవని ఆయన విరహత్ అలీ అన్నారు.భజన సంఘాలు పదవుల కోసం ప్రాకులాడుతాయే తప్ప జర్నలిస్టుల హక్కుల కోసం కొట్లాడలేవన్నారు.60ఏళ్ళ చరిత్రలో తమ యూనియన్ కు పోరాటాలు,ఉద్యమాలు,త్యాగాల చరిత్ర ఉందే తప్ప ఏనాడూ కూడా ప్రభుత్వాలకు తొత్తులుగా ఉండలేదు,పదవులకోసం ప్రాదేయపడలేదన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత కొంతమంది దుర్బుదితో కొత్త దుకాణాన్ని ఏర్పాటు చేసి ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ పదవులకోసం సాకిలా పద్దారన్నారు.జర్నలిస్ట్ ప్రతిని నమ్ముకొని,సామాజిక స్పృహ కలిగిన 13వేల మంది సభ్యులు కలిగిన నిరంతరం పోరాటపటిమ కలిగిన టియుడబ్ల్యుజె గతంలో చేసిన అనేక పోరాటాల ఫలితంగా ఎన్నో సంక్షేమపథకాలను సాధించుకున్నామన్నారు.భారత దేశంలోనే అత్యధిక స్థాయిలో జర్నలిస్టులకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘంగా మన యూనియన్ కు గుర్తింపు ఉందన్నారు. దేశ వ్యాప్తంగా 50వేల మందికి అక్రిడేషన్లు ఉంటే ఒక తెలుగు రాష్ట్రాల్లోనే 50వేల మంది జర్నలిస్టులకు అక్రిడేషన్లను సాధించిన ఘనత కూడా తమ సంఘానికే దక్కుతుందన్నారు.30 ఏళ్ళ క్రితం పత్రికయజమానులు తమ పత్రికలో పనిచేసే విలేఖర్లను పాలేర్లకంటే హీనంగా చూసే రోజుల్లో కనీసం పత్రిక నుంచి గుర్తింపు కార్డును జారీ చేయడానికి కూడా ఇష్టపడని రోజుల్లో గ్రామీణ విలేఖర్లను వర్కింగ్ జర్నలిస్టులుగా గుర్తించాలని అనాడు ఉద్యమించిన ఫలితంగానే 1996లో సూర్యాపేటలో జరిగిన రాష్ట్ర మహాసభలో అనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామీణ విలేఖర్లకు అక్రిడేషన్లు ఇవ్వడానికి అంగికరించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. గ్రామీణ విలేఖర్ల కోసం ఉద్యోగ భద్రత కోసం పోట్లాడి వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాన్ని తీసుకొచ్చిన చరిత్ర కూడా తమ యూనియన్ కే ఉందన్నారు. లేబర్ కోర్టు ద్వారా ఎంతో మంది మండల విలేఖర్లకు పత్రికయజమాన్యం ద్వారా నష్టపరిహారం ఇప్పించిన ఘనత తమదేనన్నారు.జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర రాజధానిలో ఐదువేల మంది జర్నలిస్టులతో గర్జించడంతో పాటు గల్లి నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని విస్తరించి జంతర్ మంతర్ వద్ద భారీ వర్షంలో కూడా ధర్నా చేసి అనాటి ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడిని కలిసి జర్నలిస్టుల సమస్యలపై మొరపెట్టుకోవడం జరిగిందన్నారు.భవిష్యత్తులో జర్నలిస్టుల సంక్షేమం ,కనీస మౌళిక సదుపాయాలను కల్పించేందుకు నిరంతరం పోరాటాలు చేస్తుంటామని విరహత్ అలీ ప్రకటించారు.

హక్కుల కోసం పోరాడిందే ఐజేయునే : రాంనారాయణ

రాష్ట్ర ఉపాధ్యక్షులు కె రాంనారాయణ మాట్లాడ్తూ జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడి ఎన్నో విజయాలు సాధించిన టియుడబ్ల్యుజె ఇళ్ళ స్థలాల కోసం అదే పటిమతో ముందుకు



వెళ్తుందన్నారు సమాజసేవలో నిమగ్నం అయిన జర్నలిస్టుల్లో అత్యధికులు నిరుపేద కుటుంబాల నుంచే విచ్చిన వారేనని వారికి తాము గొంతమ్మ కోర్కేలు కోరకుండా ఉండటానికి గూడును మాత్రమే కోరుకుంటున్నాయన్నారు.చాలా జిల్లాలో స్థానిక ఎమ్మెల్యేలు,మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకొని ఇళ్ళ స్థలాలు ఇప్పించారని, ఈ జిల్లాలో కూడా ఎమ్మెల్యేలు చొరవ తీసుకోవాలని కోరారు. స్థానిక జర్నలిస్టులు కూడా స్థానిక ఎమ్మెల్యేలపై వత్తిడి తీసుకరావాలని కోరారు. ఇప్పటికి మనం అందుకున్న ఫలాలు తమ యూనియన్ ఆధ్వర్యంలో సాధించికున్నవేనని ఆయన అన్నారు.

### టిజెఎఫ్ నుంచి ఐజేయులో భారీ చేరికలు

టిజెఫ్, ఇతర జర్నలిస్ట్ సంఘాల నుంచి పెద్ద ఎత్తున్న ఐజెయులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ సమక్షంలో చేరారు.ఇప్పటి వరకు టిజెఫ్‌లో కీలకంగా పనిచేసి వారంతా ఖదీర్,దువ్వా సాగర్,కె.వి,పెంద్ర ఆంజయ్య,యాకేశ్ ,సంతోష్, నాగేందర్ రెడ్డి నేత్రత్వంలో వంద మంది ఐజెయులో చేరారు. ఈ సందర్భంగా కొత్తగా చేరిన వారికి సభ్యత్వ రశీదును అందజేసి కండువ కప్పి స్వాగతించారు. కొత్తగూడెం జిల్లా ఎబిఎన్ ఆంధ్రజ్యోతి బ్యూరో ఇంచార్జ్ ,సీనియర్ టిజెఎఫ్ నాయకుడు పుసులూరి రవి.టిజెఎఫ్ సీనియర్ నాయకుడు,ఖమ్మం ఆంధ్రజ్యోతి స్టాప్ రిపోర్టర్ తాళ్ళూరి రమేశ్ పాటు సీనియర్ జర్నలిస్ట్ రాజేంద్ర ప్రసాద్,పాలేరు నియోజకవర్గ అధ్యక్షులు దానకర్ణ,కొత్తగూడెం జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ,ఎలక్రానిక్ మీడియా సెక్రటరీ, సిహెచ్ నర్సింహ్మారావు, అంజాద్ ,గోపి ,టి జెఫ్ కెమెరామెన్ అసోసియన్ జిల్లా కార్యదర్శి ఫయాజ్, ఉపాధ్యక్షులుఅయూబ్,శరత్, వివిధ మండలాలకు చెందిన దాదాపు 80మంది జర్నలిస్టులు ఐజెయులో చేరారు. టియుడబ్ల్యు జె ఐజెయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు అతిధులను వేదికపైకి ఆహ్వానించగా, హెచ్ జె యు అధ్యక్షులు శంకర్ గౌడ్,జాతీయ కౌన్సిల్ సభ్యులు రవీంద్ర శేష,రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్,మాటేటి వేణుగోపాల్,సామినేని మురారీ,ఖాదర్ బాబా,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ ,జఆంధ్రజ్యోతి జిల్లా ప్రతినిధి నల్లజాల వెంకట్రావ్ ,వి6ఖధీర్,దిశ సాగర్,జిల్లా ఉపాధ్యక్షులు మైనోద్దీన్,మామిడాల భూపాల్, కోశాధికారి అయ్యప్ప, ఎబిఎన్ శ్రీధర్, కెవి, జిల్లా కోశాధికారి శివానంద, నగర కమిటి అధ్యక్షులు మైసాపాపారావు, కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, ఇతర జిల్లా నాయకులు తాళ్ళూరి మురళీ, జనార్ధన చారీ,నామ పురుషోత్తం, సత్యనారాయణ ,మేడి రమేశ్, యాకేశ్ ,సంతోష్, రామక్రష్ణ, జిల్లాకమిటి సభ్యులు యోగి, పోలంపల్లి నాగేశ్వర్ రావు, తాతా శ్రీనివాసరావు, నాగిరెడ్డి, బహుదూర్ ,నాగరాజు,సి హెచ్ రమేశ్, కెమెరా మెన్ అసోసియేషన్ అధ్యక్షులు అలస్యం అప్పారావు,ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ నుంచి కమటం శ్రీనివాస్, మహిళా ప్రతినిధి మధు లత తదితరులు పాల్గొన్నారు.

ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పోరేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్, సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్.
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్, వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.
విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది.
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహన కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు ఆసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# బాబు అరెస్ట్‌పై బీఆర్ఎస్ నేతల ద్వంద వైఖరి

- పక్క రాష్ట్రాల రాజకీయాలు మనకెందుకని మంత్రులు కేటీఆర్, హరీష్ రావు దాటవేత
- నాలుగైదు రోజుల తర్వాత మంత్రి పువ్వాడ, సండ్ర, ఇతర బీఆర్ఎస్ నేతలు అరెస్ట్ అక్రమమని ప్రకటన
- ఉమ్మడి ఖమ్మంజిల్లాలో టీడీపీ అభిమానుల ఓట్లు కొల్లగొట్టేందుకు గులాబీల ఓటు రాజకీయం
- చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ తో స్పష్టమైన ప్రకటన చేయించాలి
- కాంగ్రెస్ పార్టీ నేతలు మువ్వా విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య డిమాండ్

(ఖమ్మం-విజయంన్యూస్):

చంద్రబాబు అరెస్ట్ పై గులాబీ పార్టీ నేతలు ఒక్కొక్కరూ ఒక్కో వైఖరి ప్రదర్శిస్తున్నారు. బాబు అరెస్ట్ అయిన సందర్భంలో మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు ఇద్దరు పక్క రాష్ట్రాల్లో జరుగుతున్న పరిణామాలు.... రాజకీయాలు మనకెందుకు అని దాటవేశారు. అరెస్ట్ అయిన నాలుగైదు రోజులకు అంటే దొంగల పడ్డ ఆర్నెళ్లకు కుక్కలు మొరిగినట్లు ఉమ్మడి ఖమ్మంజిల్లా బీఆర్ఎస్ నేతలు బాబు అరెస్ట్ అక్రమమని ప్రకటనలు చేస్తున్నారని తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు, రాష్ట్ర నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతల ద్వంద వైఖరిని వ్యతిరేకిస్తు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ వివరాలు వారి మాటల్లోనే. మంత్రి పువ్వాడ, ఎమ్మెల్యే సండ్ర, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్, కార్పొరేషన్ మేయర్ నీరజ తదితర బీఆర్ఎస్ నేతలు తప్పుడు కేసులో బాబును ఇరికించారని, గవర్నర్ కు తెలియకుండా మాజీ ముఖ్యమంత్రిని ఎలా అరెస్ట్ చేస్తారనే లాంటి తాజా ప్రకటనలు చేస్తున్నారు. ఓ పార్టీ అన్నాక కొన్ని విధివిధానాలు ఉంటాయి. ఆ పార్టీలోని ప్రతి ఒక్కరూ వారి అధిష్టానం మాటకు కట్టుబడి ఉండాల్సిందే. కానీ బీఆర్ఎస్ అధిష్టానిదొ మాట. ఆ పార్టీ ఇతర



నేతలది మరోమాటగా ఉంది. వారి అధిష్టానానికి బాబు పై లేని సానుభూతిని ఇక్కడ నేతలు ఎందుకు ఒలకబోస్తున్నారనే సందేహం ప్రతి ఒక్కరిలో కలగకమానదు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని టీడీపీ అభిమానుల ఓట్లు కొల్లగొట్టేందుకు గులాబీలు ఇక్కడ చేస్తున్న ఓటు రాజకీయంగా మనం అర్థం చేసుకోవచ్చు. నిజానికి ఈ వ్యవహారం పై చంద్రబాబు అరెస్ట్ అయిన కొన్ని గంటల్లోనే కాంగ్రెస్ పార్టీ తరుపున సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క తన స్పష్టమైన వైఖరి ఎంటో చెప్పారు.... బాబు అరెస్ట్ ను ఖండించారు. ఓ నిబద్ధత కలిగిన పార్టీలోని నేతలుగా మా పార్టీ తరుపున భట్టి చేసిన ప్రకటనకే మేమంతా కట్టుబడి ఉన్నాం. అందుకే ఎక్కడ కూడా మేము వేరే ప్రకటన చేయలేదు. అదేవిధంగా జిల్లాకు చెందిన మాజీ మంత్రి నేడో రేపో మా పార్టీలోకి వస్తారని మేము భావిస్తున్న తుమ్మల నాగేశ్వరరావు కూడా వెంటనే బాబు అరెస్ట్ పై స్పందించి తన వైఖరిని తెలియజేశారు. కానీ చిత్తశుద్ధి లేని ఖమ్మం బీఆర్ఎస్ నేతలు వారి అధిష్టాన మాటను సైతం ధిక్కరించి జిల్లాలో ఓటు రాజకీయం మొదలెట్టారు. ఇందులో విచిత్రమేంటంటే ఓటుకు నోటు కేసులో ముద్దాయి అయిన సండ్ర కారణంగా చంద్రబాబు ఇబ్బందులకు గురికావాల్సి వచ్చింది. ఇప్పుడు ఆయన కొనసాగుతున్న బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆరే ఈ వ్యవహారానికి మూలకారకుడు. అలాంటి సండ్ర ఈ వ్యవహారంలో చంద్రబాబుకు అనుకూలంగా ప్రకటన చేయడం హాస్యస్పాదంగా ఉంది. పువ్వాడ, సండ్ర వారి పార్టీకి చెందిన ఇతర నేతలు అన్నట్లు చంద్రబాబు అరెస్ట్ అక్రమమే మేము వారి ప్రకటనకు వ్యతిరేకం కాదు.. కానీ ఈ ప్రకటన వీరు కాకుండా ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వారి పార్టీ అధినేత కేసీఆర్ లేదా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న కేటీఆర్ నుంచి చేయించాలని డిమాండ్ చేస్తున్నాం.

# చంద్రబాబు అరెస్ట్ రాజకీయ కక్ష్యలో భాగమే



తెలుగుదేశం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష దీక్షను ప్రారంభించిన డాక్టర్ రామనాథం

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం తెలుగుదేశంపార్టీ కార్యాలయం ఎదుట తెలుగుదేపార్టీ శ్రేణులు, ఐ.టిడిపి, తెలుగుమహిళ నాయకులు, కార్యకర్తలు అధ్వర్యంలో జరిగే రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఈరోజు ప్రారంభించారు, వారు మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ ను చేతిలో పెట్టుకొని ప్రతిపక్షాలపై అక్రమ అరెస్టులు చేపిస్తూ ఎక్కడ సభలు, ర్యాలీలు, పెట్టుకున్న దాడులు చేయిస్తూ రాజ్యాంగాన్ని పక్కన పెట్టీ సైకో చేష్టలతో ఆంధ్ర రాష్ట్రాన్ని అధోగత పాలు చేస్తున్నారని, ఇలాంటి దుర్మార్గపు చర్యలను తెలుగు రాష్ట్రాలే కాక ఇతర పార్టీ నాయకులు సినీ తారలు తీవ్రంగా ఖండిస్తున్నారు అని అన్నారు. అప్రజాస్వామ్యికంగా వ్యవహరించే జగన్ రెడ్డి లాంటి దుర్మార్గపు ముఖ్యమంత్రిని ఏ రాష్టంలో చూడలేదని, రాజకీయంగా, ప్రజాబలంతో ఎదుర్కొనే సత్తా లేక, అన్యాయపు కేసు పెట్టి అక్రమంగా చంద్రబాబుని అరెస్ట్ చేసి పైశాచిక ఆనందం పొందుతున్నాడని, బాబు పట్ల సైకో జగన్ రెడ్డి, ఆయన అనుచరులు చేస్తున్న దాడులకు వడ్డీతో సహా తిరిగి చెల్లించే రోజు దగ్గరలోనే వుందని, వైసీపీ గుండాల మొత్తాన్ని ఊచలు లెక్క పెట్టిస్తామని హెచ్చరించారు, చంద్రబాబు గారి అక్రమ అరెస్ట్‌కు నిరసనగా, ప్రజా సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా వున్న దార్శనికుడు చంద్రబాబు అక్రమ నిర్బంధాన్ని ప్రజాస్వామ్యులందరా ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం టిడిపి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షుడు కొండబాల కరుణాకర్, ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్, ఐటిడిపి అధికార ప్రతినిధి ఆకారపు శ్రీనివాస్, లీగల్ సెల్ కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, పాల్వంచ రామారావు, బి.వి.రాగవులు, టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు చుండూరి రాజేశ్వరి, నాగార్జున శ్రీను, పృధ్వీ, కూచిపూడి జై, నాగండ్ల లక్ష్మణ్, చంద్ర రవి, ఖమ్మం పార్లమెంటరీ తెలుగు మహిళా కమిటీ అధ్యక్షురాలు మందపల్లి రజని, ప్రధాన కార్యదర్శి కామ అనితా, మేడేపల్లి రమాదేవి, మీగడ రామారావు, చింతనిపు నాగేశ్వరరావు, వాడపల్లి బిక్షపతి, టీవి రాజు, బైరు అప్పారావు, లేళ్ల లక్ష్మణ్, మంకేన శ్రీనివాస్, చావ అజయ్, ఐటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్, మధిర టౌన్ టిడిపి కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, కొండపునేని రత్నాకర్ రావు, నున్నా తాజుద్దీన్ తదితర నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# ఎంపీలతో సీఎం కేసీఆర్ ప్రత్యేక సమావేశం

### పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం పై ఎంపీలకు దిశా నిర్దేశం

### కేశవరావు, నామ నాగేశ్వరరావు నేతృత్వంలో ఎంపీల హాజరు

(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)


పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపధ్యంలో శుక్రవారం హైదరాబాద్ ప్రగతి భవన్ లో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ లోక్ సభ, రాజ్యసభ ఎంపీలతో సమావేశమయ్యారు. పార్టీ పార్లమెంటరీ నేత కే. కేశవరావు, లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు నేతృత్వంలో లోక్ సభ, రాజ్యసభ ఎంపీలంతా పాల్గొన్నారు. ఈనెల 18 నుంచి జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు, విభజన చట్టంలో ఇచ్చిన హామీలు, కేంద్రం తెచ్చే బిల్లులు తదితర అంశాలపై పార్లమెంట్ లో పార్టీ వైఖరి, అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు.

## నేడు ఎంపీ క్యాంప్ ఆఫీసులో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో జిల్లాలోని 64 మంది లబ్దిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం ఉదయం 10 గంటలకు ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో లబ్దిదారులకు పంపిణీ చేయనున్నట్లు ఎంపీ క్యాంప్ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఖమ్మం కార్పొరేషన్, మధిర నియోజకవర్గంలోని మధిర, బోనకల్, చింతకాని, ముదిగొండ, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, వైరా నియోజకవర్గంలోని వైరా, కొణిజర్ల తదితర మండలాలకు చెందిన లబ్దిదారులకు చెక్కులు అందజేయడం జరుగుతుంది. సమాచారం అందుకున్న లబ్దిదారులంతా ఎంపీ క్యాంప్ కార్యాలయానికి సకాలంలో చేరుకోవాలని క్యాంప్ కార్యాలయం కోరింది.

# దేశంలో ప్రజలు కేసీఆర్ సంక్షేమ పథకాలు వైపు చూస్తున్నారు

- జనసంద్రంగా మారిన ఏన్కూరు పట్టణం
- జన్నవరం నుండి ఏన్కూరు వరకు భారీ ర్యాలీ
- అడుగుఅడున స్వాగతం పలికిన ప్రజలు
- పెద్ద ఎత్తున మద్దతు తెలిపిన ప్రజలు
- మదన్ లాల్ కు తిలకం దిద్ది స్వాగతం పలికిన మహిళలు
- జై కేసీఆర్.. జై కేటీఆర్ అంటు మార్మోగిన ఏన్కూరు పట్టణం
- ముచ్చటగా మూడో సారి ముఖ్యమంత్రిగా కేసీఆర్
- మరిన్ని సంక్షేమ పథకాలు మీ ముందుకు తీసుకువస్తున్నా ముఖ్యమంత్రి కేసీఆర్
- ఏన్కురు ముఖ్య కార్యకర్తల సమావేశం లో మదన్ లాల్



**(వైరా-విజయం న్యూస్)**

ఏన్కురులో కళ్యాణ మండపం లో జరిగిన మండల బీఆర్ యస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది.ఈ సమావేశంలో వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ పాల్గొన్నారు.తొలుత జన్నారం వద్ద బీఆర్ యస్ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు ప్రజా ప్రతినిధులు మదన్ లాల్ కు ఘన స్వాగతం పలికారు.మహిళలు మదన్ లాల్ కు హారతి పట్టి నుదుటి పై కుంకుమ బోట్టు పెట్టి స్వాగతం పలికారు.అనంతరం గుడిలో మదన్ లాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అక్కడ నుండి భారీ బైక్ ర్యాలీ తో ఏన్కూరు వరకు సాగినా ర్యాలీ కీ అక్కడ పెద్ద ఎత్తున బీఆర్ యస్ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు.అక్కడ నుంచి మదన్ లాల్ నడుచుకుంటూ కళ్యాణ మండపం వద్ద కు చేరినారు.అడుగడుగునా మదన్ లాల్ కు ప్రజలు పెద్ద ఎత్తున ఇళ్ళల్లో నుండి వచ్చి స్వాగతం పలికారు.అనంతరం మదన్ లాల్ మాట్లాడుతూ దేశం మొత్తం కేసీఆర్ సంక్షేమ పథకాలకు వైపు చూస్తుంది అన్నారు,ప్రతి పథకం ప్రతి కుటుంబానికి అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్,కేసీఆర్ పాలన అంటే సంక్షేమం మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ,వ్యవసాయ ప్రాజెక్టులు,ఉచిత విద్యుత్,గొర్రెల పంపిణీ దళిత బంద్,బిసి బంద్ గృహ లక్ష్మి ,అచర పింఛన్ లు,విదేశీ విద్య,వంటరి మహిళ కు పింఛన్,రైతు బంద్ రైతు భీమ ఉచిత చెపా పిల్లల పంపిణీ,పట్టణ ఫల్లే ప్రగతి కార్యక్రమల తో పలు సంక్షేమ పథకాలు పెట్టి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నా ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు, రైతుల అభివృద్ధి కేసీఆర్ ధ్యేయం, ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు రుణమాఫీ గురించి మట్లడుతన్న బిజెపి కాంగ్రెస్ పార్టీ లకు ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుకు చేసిన రుణమాఫీ కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో రుణమాఫీ చేస్తే లక్ష రూపాయల వరకు కేవలం 23 నుంచి 25 వేల కోట్ల రూపాయలు అవుతాయి కానీ కెసిఆర్ యొక్క గొప్పతనం ఏంటంటే ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి సుమారు 70 లక్షల మంది రైతులకు ఒకపక్క 73 వేల కోట్ల రూపాయలు రైతుబంధు రూపంలో రైతుల ఖాతాలో జమ చేసినటువంటి గొప్ప నాయకుడు కేసీఆర్ , సగటు మానవులలో బాగా వెనుకబడినటువంటి కుటుంబాలకు దళిత బంద్,బిసి బంద్ అందిస్తున్నా ముఖ్యమంత్రి కేసీఆర్, ఆర్థికంగా చితికిపోతున్న కుటుంబాలకు సరైనటువంటి పోషణ ఆర్థికపరమైన ఆధారాలు లేనటువంటి కుటుంబాల గురించి దేశంలోనే ఏ నాయకుడు ఆలోచించినటువంటి విధంగా ఆలోచించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్థికంగా ఎదిగేటువంటి సంక్షేమ కార్యక్రమాలు తిసోని వచ్చింది కేసీఆర్ ,60 సంవత్సరాల కాలం పాటు పరిపాలించినటువంటి ప్రభుత్వాలు చేయని పనులను ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పథకాలు తీసుకుని వచ్చి సంతోషం నింపారు. తల్లి నీళ్లు పోసుకుంటే ఆ తల్లికి కావాల్సినటువంటి పౌష్టికాహారం అందించి ఆడపిల్లకు 13000, మగబిడ్డకు 12000 ఇచ్చి పంపించింది కేసీఆర్ కాదా ,అదే విధంగా ఒక తల్లి నీళ్ళు పోసుకుంటే ఆ ఇంట్లో ఉన్నటువంటి పాత గుడ్డలు మొత్తం కావాల్సిన సందర్భాన్ని చుసినం,కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి గా కేసీఆర్ బాధ్యతలు చేపట్టిన తరువాత కేసీఆర్ కీట్ ఇచ్చి అండగా నిలిచింది కేసీఆర్ అన్నారు. బీఆర్ యస్ ప్రభుత్వ వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున పింఛన్ లు అందిస్తున్న ఘనత కేసీఆర్ ది, గ్రామపంచాయతీ ఉంటే ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ నీటి ట్యాంక్,ఇచ్చి పెద్ద ఎత్తున మొక్కలు నాటి కాలుష్య నిర్మూలనకు పునాది వేశాడు కేసీఆర్, చాలామంది నాయకులు ఎన్నికల సమయంలో వచ్చి పోతుంటారు కానీ మదన్ లాల్ అనే వ్యక్తి ఎప్పుడు ఎప్పుడు మీ మధ్యలో ఉండి తిరుగుతూ మీ కష్టసుఖాల్లో పాల్గొంటాన్న ఎందుకంటే కేవలం నా జీవితం మీ సేవకే అంకితం కారు గుర్తు కు ఓటు వేసి నన్ను గెలిపిస్తే మీకు శాసనసభ్యుడుగా ఉండి సేవ చేస్తాను నా జీవితం ప్రజలకు అంకితం.అందరం కలిసి బీఆర్ యస్ పార్టీ ని గెలిపించి ముఖ్యమంత్రి గా కేసీఆర్ ను మూడో సారి చూడాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బాదవత్ బుజ్జి పలు గ్రామల సర్పంచ్ లు,మాజీ సర్పంచ్ లు,ఎంపిటిసిలు నాయకుల ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. 200 కుటుంబాలు బీఆర్యస్‌లో చేరిక ఏన్కురు మండల లో పలు గ్రామలకు చెందిన పలు పార్టీ లకు చెందిన సుమారు 200 కుటుంబాలు వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సమక్షంలో బీఆర్ యస్ లో చెరినారు వారికి బాణోత్ మదన్ లాల్ కండువ కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

# వైద్య విద్యలో నవశకానికి నాంది పలికిన సిఎం కేసీఅర్..

## వర్చువల్ విధానంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రారంభోత్సవం చేసిన సీఎం పాల్గొన్న మంత్రి పువ్వాడ..

## విద్యార్థులకు శుభాకాంక్షలు.. కేసీఅర్ కి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం, సెప్టెంబర్ 15(విజయం న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో వైద్య రంగానికి పెద్దపీట వేసి వైద్య విద్యలో సిఎం కేసీఅర్ నవశకానికి నాంది పలికారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని ప్రగతి భవన్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు, రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీశ్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలో 9 నూతన వైద్య కళాశాలలను వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. నూతన వైద్య కళాశాలల్లో ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల ఉండగా, ఖమ్మం వైద్య కళాశాల లెక్చర్ హాల్ నుండి మంత్రి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఒకేరోజు 9 ప్రభుత్వ నూతన మెడికల్ కళాశాలలలో తరగతులు ప్రారంభించి ముఖ్యమంత్రి కెసిఆర్ తన మార్కును చూపించారన్నారు. రాష్ట్రంలోని ఖమ్మం, కరీంనగర్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగామ, కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో మెడికల్ కళాశాలలలో తరగతులను సీఎం కేసీఆర్ ప్రారంభించారని ఆయన అన్నారు. మెడికల్ కళాశాలల ఏర్పాటుతో జిల్లాలో కలిగే ప్రయోజనాలను, మెడికల్ కళాశాలలకు అనుబంధంగా ఉండే హాస్పిటల్లో అందే వైద్య సేవలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. మెడికల్ కళాశాల భవనాలు నిర్మాణం కోసం ఇప్పటికే ప్రభుత్వం రూ.166 కోట్లు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. పాత కలెక్టరేట్, పౌరసరఫరాలు, ఈవిఎం గోడౌన్, గిరిజనాభివృద్ధి, రోడ్లు భవనాల శాఖల భవనాలను రెనోవేషన్ చేపట్టి, రూ. 8.5 కోట్లతో పరిపాలన, లైబ్రరీ, పరీక్షలు, టీచింగ్ హాళ్లు, మ్యూజియం, బయో కెమిస్ట్రీ, క్లినికల్ ఫిజియాలజీ, హేమటాలజీ, అంఫిబియా ల్యాబ్ లు, డిసిక్షన్ హాల్, లెక్చర్ హాళ్లు, బయో కెమిస్ట్రీ, అనాటమి శాఖల అధికారులు, సిబ్బంది కార్యాలయం, బాలికల హాస్టళ్లుగా అద్భుతంగా సకల సౌకర్యాలతో తీర్చిదిద్దామన్నారు. గతంలో రాష్ట్రంలో కేవలం 3 మెడికల్ కాలేజీలు ఉంటే, నేడు తెలంగాణ లో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 26 వైద్య కళాశాలలను సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఏర్పాటు చేసుకున్నామన్నరు. ఏటా 10 వేల మంది విద్యార్థులు చదువులు సాగిస్తున్నారని, రానున్న రోజుల్లో తెలంగాణ వైద్య రంగానికి వేదికగా నిలువనుందన్నారు. ప్రైవేటు మెడికల్ కళాశాలకు ధీటుగా ప్రభుత్వ వైద్య కళాశాలలో సదుపాయాల కల్పన చేయడం జరిగిందని మంత్రి వివరించారు. విద్యార్థులు తమ కోర్స్ ను పట్టుదల, అంకితభావంతో పూర్తి చేసి తల్లిదండ్రుల కల



నెరవేర్చి, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలని ఆయన ఆకాంక్షించారు. వైద్యులను ప్రజలు దేవునిలో పోలుస్తారని, విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న తరువాత భాద్యతగా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా వైద్య విద్యలో చేరిన తొలి బ్యాచ్ విద్యార్థులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ కళాశాల మంజూరు చేసి ప్రారంభించిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఅర్ కి జిల్లా ప్రజల తరుపున మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ లింగాల కమలరాజ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, కళాశాల ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, టీఎస్ఎంఐడిసి ఇఇ ఉమామహేశ్వరరావు, డిఇ శ్రీనివాస్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం అభివృద్ధి బాధ్యత నాది..

## రూ.2 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం చేసిన మంత్రి పువ్వాడ..

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)



ఖమ్మం నగరాభివృద్ధి నా బాధ్యత అని, అందుకు శక్తివంచన లేకుండా గడచిన 9ఏళ్లు నిర్విరామంగా కృషి చేసి నగరాన్ని సుందరంగా ఇంకా చేయాల్సిన బాధ్యత నాపై ఉందని, మరింత అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నాపై ఉందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.ఖమ్మం నగరంలో 11, 47వ డివిజన్ లలో రూ.2కోట్లతో అభివృద్ధి పనుల మంత్రి పువ్వాడ ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. 11వ డివిజన్ కవిరాజ్ నగర్ లో ఎస్డీఎఫ్ నిధులు రూ.90 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్స్ నిర్మాణ పనులకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. 47వ డివిజన్ మంచికంటి నగర్, బొక్కలగడ్డ ప్రాంతాల్లో ఎస్డీఎఫ్ నిధులు రూ.90 లక్షలతో నిర్మించినున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సుడా నిధులు రూ.20 లక్షలతో వీడీఎఫ్ టెక్నాలజతో నిర్మించిన సీసీ రోడ్స్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఅర్ ఇచ్చిన ఎస్డీఎఫ్ రూ.50 కోట్ల నిధులు మొత్తం కేవలం సైడ్ డ్రెయిన్లు, సీసీ రోడ్స్ కోసమే వినియోగించామని అన్నారు. అభివృద్దే ఎజెండాతో ఇంత పెద్ద మొత్తం లో డివిజన్ల ప్రజల కోసం రవాణా సౌకర్యాన్ని మెరుగు పరిచామని అన్నారు. కచ్చా రోడ్లు మొత్తం సీసీ రోడ్లు గా మార్చినన్నారు. రూ.10 కోట్లతో కావిరాజ్ నగర్ మజీద్ నుండి చెరువు బజార్ మజీద్ వరకు ఉన్న ప్రధాన మురుగు కాల్వ ను బాగు చేసి అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ద్వారా దుర్వాస, మురుగుకు శాస్వత పరిష్కారం చూపించడం జరిగిందని, ఆధునీకరణ అనంతరం అక్కడ ప్రజలకు అవసరమయ్యే పనులు చేపడతామని చెప్పారు. 150 కోట్లతో ప్రధాన డ్రైన్ లు అన్నిటికీ 23 కిలో మీటర్ల మేర మురుగు కు శాస్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. మంత్రి అయి నాలుగేళ్ల అయిన సందర్భంగా కేటీఆర్ గారు రూ. 100కోట్ల %+ా% ను ఇచ్చి పంపించారు అని తెలిపారు. నేను ఇక్కడ పుట్టి, ఇక్కడ పెరిగిన వాడిని కాబట్టే నా ఊరు ను అభివృద్ధి చేసుకోవాలి అనే తపన ఉంటుందని, బయట నుండి వచ్చిన వారికి ఆ తపన ఉండదని, మళ్ళీ ఒకసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని తద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందని వివరించారు. రూ.690 కోట్లతో మున్నేరు కు ఇరువైపులా త్వరలో నిర్మించనున్న ఆర్సీసీ రక్షణ గోడలు నిర్మించి మున్నేరు పరివాహక ప్రాంత ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. రూ.180 కోట్లతో హైద్రాబాద్ దుర్గంచెరువు మాదిరి నిర్మించనున్న కేబుల్ బ్రిడ్జి తో త్రీ టౌన్ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు లభించనున్నదని అన్నారు.మున్నేరులో ప్రజల ఆహ్లాదం, ఆరోగ్యం కోసం బోటింగ్, వాకింగ్ ట్రాక్, మినీ ఇలా పలు కార్యక్రమాలు చేసుకుందామని తద్వారా నగర ప్రజలంతా ఇక్కడికే వచ్చి సేదతీరే విధంగా ఎర్పాటు చేస్తామని దానికి మంచిగా పేరును పెట్టుకుందామన్నారు. కొందరు వస్తారు.. ఆండలు పెట్టి, కౌగిలించుకుని దొంగ ప్రేమలు ఓలక బోస్తారని వారి మాటలు నమ్మి మోసపోవద్దు అని సూచించారు. మీ కళ్ళ ముందే ఉన్న అభివృద్ధిని చుసి ఓటు వేయండి.. మీ కళ్ళ ముందే ఉన్న పనులు చూసి ఓటు వేయండి.. బీఆర్ఎస్ ప్రభుత్వం ను మళ్ళీ గెలిపించడం ద్వారా ఇంకా అభివృద్ధిని మీరు చూస్తారని చెప్పారు.ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ విజయ్ కుమార్, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ సరిపుడి రమాదేవిసతీష్, మాటేటి లక్ష్మీ నాగేశ్వరరావు, పసుమర్తి రాంమోహన్, ఆర్జేసీ కృష్ణ, మాటేటి రామారావు, కన్నం ప్రసన్న కృష్ణ, రుద్రగాని ఉపేందర్, బోజెడ్ల రాంమోహన్, మల్లేశం, మాటేటి కిరణ్, జాని తదితరులు ఉన్నారు.

# సామాన్యులకు అండ కాంగ్రెస్ జెండా

### విజయభేరి సభలో కొత్తగూడెం సత్తా చాటుదాం

(కొత్తగూడెం-విజయంన్యూస్)

చుంచుపల్లి మండలం రామాంజనేయ కాలనీ పంచాయతీలో స్థానిక ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగగా టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాల్ రావ్, ఆళ్ల మురళి,తూము.చౌదరి పాదయాత్ర చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 17న తెలంగాణ రాష్టానికి తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియగాంధీ వస్తున్నారు. ఖమ్మం, చేవెళ్ల సభల వలే తలదన్నెలా, విజయబేరి సభకు కూడా నియోజకవర్గం నుండి వేల సంఖ్యలో తరలి వెళ్లి విజయబేరి సభను విజయవంతం చేద్దామని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేద ప్రజల ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, దళిత ప్రజలకు ఇంటి నిర్మాణానికి స్థలంలో పాటు ఇంటి నిర్మాణానికి రూ.6 లక్షలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణ మాఫీ, 500 రూపాయలకే వంట గ్యాస్. అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రతీ గడపకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పాదయాత్ర సాగించారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు రాకుండా ప్రజలకు సేవ చేస్తామని ఆన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుంచం వెంకటేష్, ఖలీల్, యాదగిరి, ఖయ్యూం, ఏలేటి వెంకటేశ్వర్లు, బలరాం, పల్లి వేణు, వీరస్వామి వెంకట్రావు, భావ్ సింగ్, కుంచం ప్రమీల, మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ .కరీంపాషా, పూనెం శ్రీనివాస్, మైనార్టీ నాయకులు గౌస్ భాయ్, అయూబ్ ఖాన్, తాండ్ర నాగబాబు, సుందర్లాల్ కోరి, చిమట నాగేశ్వరరావు, కనకరాజు, నాగరాజు, ఓదెలు, శేఖర్, సతీష్, పండు, నిరంజన్ రెడ్డి, నరసింహారెడ్డి, భద్రం, రవి, నరేష్, శ్రీకుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ అభిమానులు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం



ఏన్కూరు సెప్టెంబర్ 15 (విజయం న్యూస్)

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ దె అధికారమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కోరారు. శుక్రవారం స్థానిక సాయి ఠాగూర్ ఫంక్షన్ హాల్ లో నియోజక వర్గస్థాయి జన సమీకరణ సన్నాక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17న హైదరాబాదులో జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు.నియోజకవర్గం నుండి 5వేల మందిని తరలించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే ప్రజా రంజక పాలన సాధ్యమవుతుందన్నారు. కెసిఆర్ నిరంకుశ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పక అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బానోతు బాలాజీ, రాందాస్ నాయక్, రామ్మూర్తి నాయక్ విజయ భాయి, పాలకుర్తి నాగేశ్వరరావు, డానియల్, మద్రి చెన్నారావు, మండలాల అధ్యక్షులు స్వర్ణ నరేందర్, నర్సిరెడ్డి, చంద్ర ప్రకాష్, మంగీలాల్, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు కొప్పుల ప్రభావతి రెడ్డి, గుర్రం రవి పాల్గొన్నారు



## మట్టిగణపతలను ప్రతిష్టించి పూజించండి

### పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి

### గోడ పత్రికను అవిష్కరించిన కలెక్టర్

(ఖమ్మం-విజయంన్యూస్)

పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ చాంబర్‌లో మట్టి గణనాధులనే నెలకొల్పు కోవాలని సందేశాన్నిస్తూ కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన అవగాహన గోడ పత్రికను కాలష్య నియంత్రణ మండలి జిల్లా పర్యావరణ అదికారి బి.రవీందర్‌తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలందరూ మట్టి గణపతులనే ప్రతిష్టించి, పిఓపి విగ్రహాలను తగ్గించాలని సూచించారు. తద్వారా జల వనరులు, చెరువులు కాలుష్యం కాకుండా నివారించగలుగుతామన్నారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వారు మట్టి గణపతి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయబడం జరుగుతుందని, దీనిలో భాగంగా ఈ నెల 18న వినాయక చవితిని పురస్కరించుకొని పట్టణంలో ప్రధాన కూడళ్ల వద్ద మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు, కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు కలుగుతుందన్నారు. విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, పిఓపి ఉపయోగించడం వల్ల వృక్ష, జంతు జీవనంపై ప్రభావం పడుతుందన్నారు.

## రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బెల్లంకొండ

### నియమించిన రాష్ట్ర అధ్యక్షులు

(ఖమ్మం-విజయంన్యూస్)



తెలంగాణ రాష్ట్ర సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గీత కార్మిక సంఘం రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బెల్లంకొండ దిలీప్ కుమార్ నియామించారు. సంఘం వ్యవస్థాపక కార్యవర్గం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో నియామక పత్రం అందజేశారు. రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులుగా గట్టు అనిల్ కుమార్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఖమ్మం జిల్లా నుండి బెల్లంకొండ దిలీప్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గా బొడిశాల రమేష్ గౌడ్ నియమించి, వారందరికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గం అయిపోగానే నూతన జిల్లా టౌన్ మండల గ్రామ కమిటీలను వేయబోతున్నట్లుగా వాళ్ళు తెలియజేశారు. కాగా ఈ సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు వీరగోని పెంటయ్య గౌడ్, గౌరవ అధ్యక్షులు కలర్ సత్తన్న గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సంపునూరి మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులు కోడూరి పరుశురాం గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడగుని బుచ్చయ్య గౌడ్ పాల్గొన్నారు.

# నేడు తుమ్మల జాయినింగ్



(మొదటిపేజీ తరువాయి..)

ఆమె 16న మధ్యాహ్నం 12.45 గంటలకు అపాయింట్ మెంట్ ఇచ్చారు. దీంతో ఆ సమయానికి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు సాధు రమేష్ రెడ్డి, జొన్నలగడ్డ రవికుమార్, బండి జగదీష్ లు ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఆ తరువాత కొద్ది సేపు తెలంగాణ రాష్ట్ర రాజకీయాలపై చర్చించనున్నారు. అనంతరం తుమ్మల నాగేశ్వరరావు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఎందుకు పార్టీలో చేరారో వివరించే అవకాశం ఉంది.

### 17న క్యాడర్ మొత్తం సభా వేదిక చేరే అవకాశం

తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో ఈనెల 16న సోనియాగాంధీ, రాహులు గాంధీ సమక్షంలో చేరుతుండగా, ఆయన క్యాడర్, నాయకత్వం మొత్తం ఈనెల 17న హైదరాబాద్ లోని తుక్కుగూడెలో జరిగే విజయభేరి సభ లో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీలోని అగ్రనాయకత్వం, ఎంపీపీ, జడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, ముఖ్యానాయకులు, టీడీపీ పార్టీలోని మరికొంత మంది సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది. అందుకు గాను ఈనెల 17న భారీగా సుమారు 500 వాహనాల్లో హైదరాబాద్ కు తరలివెళ్లే అవకాశం ఉన్నట్లు తుమ్మల అనుచరులు చెబుతున్నారు. ఇప్పటి నుంచే అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నారు.

### ఆయోమయంలో కాంగ్రెస్ శ్రేణులు

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పార్టీలో చేరుతుండటంతో తుమ్మల వర్గీయులు సంబరాలు చేస్తుండగా, పాత కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రస్తుతం పాలేరు సీటును అశిస్తున్న ఆశావాహులు, వారి అనుచరుల్లో మాత్రం అసంత్రుప్తి కనిపిస్తున్నట్లు తెలుస్తోంది.. తుమ్మల నాగేశ్వరరావు లాంటి సీనియర్ లీడర్ పార్టీలో చేరుతుంటే సంతోషపడాల్సిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభద్రతాభావంలో పడిపోయినట్లుగా, ఆందోళన చెందుతున్నట్లుగా కనిపిస్తున్నారు. తుమ్మల పార్టీలో చేరితే ఆయన వర్గీయులకే పెద్ద పీట ఉంటుంది. మనకు వెనకబేంచి అవకాశం ఉంటుందేమో, ఇన్నేళ్లు పార్టీని నడిపించిన, కష్టకాలంలో అండగా ఉంటూ వచ్చిన నాయకుల పరిస్థితి ఏంటని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. మళ్ళీ గెలిచేది నేనే



(మొదటిపేజీ తరువాయి..)

పత్రాలు అందజేసి, గృహాలక్ష్మి పథక మంజూరు పంపిణి కార్యక్రమాన్ని జిల్లాలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేడు ఖమ్మం నగరంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు అదనంగా గృహాలక్ష్మి పథకం ద్వారా సొంత స్థలం ఉన్న వారికి తమ సొంత ఇంటి కల ను నెరవేర్చామని అన్నారు. ఇప్పటికే వైఎస్ఆర్ నగర్ లో 230 ఇల్లు, టేకులపల్లిలో 2వేల ఇల్లు ఒకే సముదాయంలో నిర్మించి గేటెడ్ కమ్యూనిటీ తరహాలో అద్భుతంగా ఇల్లు నిర్మించి ఇచ్చామని అన్నారు. రామన్నపేట, వైఎస్సార్ నగర్, అల్లిపురం లలో నిర్మాణం జరుగుతున్నాయని వాటికి కూడా అర్హులైన పేదలకు పూర్తి పారదర్శకంగా అందిస్తామన్నరు. గడచిన అతితక్కువ సమయంలో నగరంలో 5వేల మందికి ఇల్లు నిర్మించామని, 4వేల మందికి జీవో నెం.58 ద్వారా పేదల ఇళ్లకు పట్టాలు ఇచ్చామని అన్నారు. గృహాలక్ష్మీ పథకం పేదల కుటుంబాలను మెరుగుపరచ డానికి, వారికి భద్రత, స్థిరత్వ భావన ను అందించడానికి సహాయపడుతుం దని, ఈ పథకం ద్వారా నిర్మాణ రంగంలో ఉద్యోగాలను సృష్టించడం ద్వారా పేదలకు పనులు పెరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కూడా మెరుగు పడుతుందని మంత్రి తెలిపారు. ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.12,000 కోట్లు వెచ్చించి మొత్తం 4 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించిందన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గం కు 3వేల ఇళ్లను నిర్మించనున్నామని, ఖమ్మం నియోజకవర్గంలో మొత్తం 4వేల ఇళ్లకు దరఖాస్తులు రాగా ఇప్పుడు రెండు వేల ఇళ్లకు మంజూరు పత్రాలు అందిస్తున్నామని, రెండవ విడతలో మళ్ళీ మిగిలిన రెండు వేల ఇళ్లను కూడా అందిస్తామని ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదన్నారు. గృహాలక్ష్మి పథకం మంజూరైన లబ్ధిదారులకు మంత్రి పువ్వాడ అభినందనలు తెలిపారు. అనంతరం ఆయా పత్రాలను మంత్రి పువ్వాడ స్వయంగా పంపిణి చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికి స్వంత ఇల్లు కట్టుకోవాలనే కల ఉంటుందని అన్నారు. గతంలో ఇండ్ల స్థలాలు అసైన్డ్ చేసినట్లు, 3 వేల మందికి జీవో 58 క్రింద పట్టాలు అందజేసినట్లు ఆయన అన్నారు. జిల్లాకు 15500 గృహాలక్ష్మి ఇండ్లు మంజూరు అయినట్లు, ప్రతి నియోజకవర్గానికి 3 వేల ఇండ్లు ఉన్నట్లు, దీనిక్రింద ప్రతి లబ్దిదారునికి ఇంటి నిర్మాణానికి రూ. 3 లక్షలు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. మంజూరు పత్రాలు పొందిన వారు వెంటనే మంచిరోజు చూసుకొని పనులు ప్రారంభించాలని ఆయన అన్నారు. బేస్ మెంట్ వరకు లక్ష, రూఫ్ లెవల్ వరకు వస్తే మరో లక్ష, పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు గృహాలక్ష్మి క్రింద అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అర్డిఓ జి. గణేష్, తహశీల్దార్ స్వామి, రఘునాథపాలెం ఎంపిపి గౌరీ, జడ్పిటిసి ప్రియాంక, ఖమ్మం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లీశ్వరి, సహాయ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## విజయభేరితో ఎన్నికల కదనబేరి : రాయల

(మొదటిపేజీ తరువాయి..)

మొన్న కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే తరహాలో గ్యారంటీ కార్డులను పంచినట్లు తెలిపారు. ఈ గ్యారంటీ కార్డు పొందిన కుటుంబం రేపు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కార్డులు పొందిన లబ్ధిదారులు ఆ కార్డు చూపించి తమకు ఇచ్చిన హామీలను పొందవచ్చని తెలిపారు.నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్య నాయకులు,పాలేరు నియోజకవర్గానికి పోటీలో ఉన్న అభ్యర్థులంతా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. అనంతరం కూసుమంచి మండల కేంద్రంలో జిల్లా మైనారిటీ నాయకుడు ఎండి హాఫిజుద్దీన్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు రాయల. నాగేశ్వరరావు, రామిరెడ్డి. చరణ్ రెడ్డిలు మాట్లాడుతూ 17వ తారీఖున జరిగే విజయబేరి సభ తెలంగాణ రాష్ట్రంలో జరగడం కాంగ్రెస్ పార్టి అదృష్టమని, ఈ సభకు 10లక్షల మంది తరలివెళ్తే 100స్థానాల్లో విజయం సాధించడం ఖాయమని అన్నారు.ఈ సభతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని తెలిపారు.ఈ సభ అనంతరం 18వ తారీఖున 119నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంచార్జ్ ను నియమిస్తున్నట్లు ఆరోజు నుండి అన్ని నియోజకవర్గాల్లో పార్టి కార్యక్రమాలు చురుకుగా జరుగుతాయాని తెలిపారు. సభకు వచ్చే ప్రతి కార్యకర్తకు,నాయకులకు రవాణా, భోజన సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు, స్వంత వాహనాలు ఉన్న వారు వారి వాహనాల్లో రావాలని భారీగా నియోజకవర్గం నుండి కార్యకర్తలు, నాయకులు తరలి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలేరు ఇంచార్జ్ కొండేటి. మల్లయ్య, పాలేరు అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు రాయల. నాగేశ్వరరావు, రాంరెడ్డి.చరణ్ రెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి కొరివి. వెంకటరత్నం, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు. బొందయ్య, జిల్లా మైనారిటీనాయకుడు ఎండి. హాఫీజుద్దీన్, మండల పార్టి అధ్యక్షుడు మట్టే. గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అంశాలపై పెండింగ్ లేకుండా చూడండి

### తహసీల్దార్లతో సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్

**ఖమ్మం సెప్టెంబరు,15(విజయం న్యూస్):**



రెవిన్యూ సంబంధ అంశాలపై పెండింగ్ లేకుండా తహశీల్దార్లు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో తహసిల్దార్లతో జీవో 58, 59 అమలు, బల్క్ ఇష్యూస్, ధరణి మాడ్యూల్ కి సంబంధించి దరఖాస్తుల పరిష్కారం, గురించి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. జీవో 58 క్రింద వచ్చిన దరఖాస్తుల క్షేత్ర స్థాయి పరిశీలన చేసి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సర్వే నెంబర్ల ప్రకారం గూగుల్ ఎర్త్ లో ట్కెం ఇమేజ్ డౌన్లోడ్ చేయాలని, ఆ ప్రకారం ఎప్పటి నుంచి పొజిషన్లో ఉన్నది చూడాలన్నారు. రోజువారి తనిఖీల లక్ష్యాలు పెట్టుకొని త్వరగా పరిశీలన పూర్తి చేయాలన్నారు.జీవో 59 ద్వారా వచ్చిన దరఖాస్తులకు సంబంధించి, మొదటి విడతలో జారీచేసిన నోటీసులకు గాను డిమాండ్ మొత్తం వసూలుకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. రెండో విడత డిమాండ్ నోటీసుల జారీ ప్రక్రియ పూర్తి చేయాలని, డిమాండ్ త్వరగా చెల్లించేలా అవగాహన చేయాలని అన్నారు. ధరణి మాడ్యుళ్లకు సంబంధించి ఫార్మాట్‌లు ఇవ్వడం జరిగిందని, అట్టి ఫార్మాట్ లో ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ధరణి లో పెండింగ్ దరఖాస్తుల త్వరితగతిన పరిష్కారం చేయాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, సర్వేల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్, ఖమ్మం ఆర్‌డిఓ గణేష్, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లాలోని మండల తహశీల్దార్లు, సర్వేయర్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల ఇంటికి ఠాక్రే

**పార్టీలో చేరికపై చర్చించిన నేతలు**

**ఠాక్రే తో పాటు రేవంత్,భట్టి, పొంగులేటి**

**ముందే చెప్పిన విజయం తెలుగుదినపత్రిక**

(ఖమ్మం ప్రతినిధి -విజయం న్యూస్)

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కాంగ్రెస్ అగ్రనేతలు శుక్రవారం కలిచారు. కాంగ్రెస్ ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మాణిక్య ఠాక్రే, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీనేత భట్టి విక్రమార్క, మాజీ ఎంపీ, కాంగ్రెస్ ఎన్నికల ప్రచారకమిటీ కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో పాటు మరికొంతమంది నాయకులు హైదరాబాద్ లోని తుమ్మల నివాసానికి వెళ్ళి మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడారు. ఈ నెల 17న హైదరాబాద్ లోని తుక్కగూడ లో జరిగే బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీలో చేరాలని కోరారు. అనంతరం రాజకీయ పరిస్థితులపై మాట్లాడారు. పార్టీలో చేరిక, సమయం, ఎవరేవరు చేరతారు అనే విషయాలపై చర్చించారు. ఆ తరువాత ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీతో మాణిక్యరావు ఠాక్రే ఫోన్లో మాట్లాడిన తరువాత 16న అపాయింట్ మెంట్ ఖరారు



కావడంతో అదే రోజున తుమ్మల నాగేశ్వరావు వారి సమక్షంలో పార్టీలో చేరనున్నారు.అయితే పాలేరు బీఆర్ఎస్ పార్టీ టిక్కెట్ అశించిన తుమ్మల నాగేశ్వరరావుకు ఆపార్టీ అధినేత సీఎం కేసీఆర్ నిరాకరించిన సంగతి పాఠకులకు తెలిసింది. దీంతో రెండు రోజుల వ్యవధిలోనే ఆయన తన బలగంతో బలనిరూపణ చేశారు. జిల్లా సరిహద్దు నాయకన్ గూడెం నుంచి ఖమ్మం పట్టణం వరకు భారీ ర్యాలీతో ఇసుకవేస్తే నేలపై పడనంతా జనంతో ఆయన ర్యాలీ జరిగింది. దీంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ ప్రస్థానంపై చర్చించారు. రాహుల్ గాంధీ నేరుగా తుమ్మల నాగేశ్వరరావుకు ఫోన్ చేసి పార్టీలోకి రావాలని ఆహ్వానించినట్లు అప్పట్లో పలువురు చర్చించుకున్నారు. అనంతరం అతి కొద్ది రోజుల్లోనే పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, మదుయాష్కిలు తుమ్మల నాగేశ్వరరావును కలిసి పార్టీలోకి ఆహ్వానించడం, మరసటి రోజు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఆ తరువాత రోజున ఎన్నికల ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మలను కలిసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అంతే కాకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తుమ్మల అనుచరులు, అభిమానులు పెద్ద సంఖ్యలో గండుగల పల్లి వెళ్లి తుమ్మల నాగేశ్వరరావును కలిసి పార్టీలో చేరాలని కోరడం తో తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపారు. అనంతరం పార్టీలో చేరేందుకు సిద్దమైనప్పటికి మంచి రోజులు లేకపోవడం, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ దొరక్కపోవడం కొద్ది రోజులు వాయిదా పడింది. దీంతో తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరడం లేదనే ప్రచారం సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టింది.. చాలా మంది టీడీపీ పార్టీలోకి వెళ్తారని ఊహించారు. రాజకీయ విశ్లేషకులు కూడా అంచనా వేయలేక పోయారు. తుమ్మల ఆలస్యం ఎందుకు..? అనే ప్రశ్నలకు ఎవరు..? సమాధానమివ్వలే కపోయారు. కానీ సోనియా, రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కోసం ఆలస్యమైన సంగతి అందరికి తెలియకుండా పోయింది..


విజయం
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం
తుమ్మల చేరికకు ముహూర్తం ఖరారు...

**ముందే చెప్పిన విజయం పత్రిక**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో

పెనుమార్పులు వస్తున్నాయని, విజయం తెలుగుదినపత్రిక వరస కథనాలను ప్రచురితం చేసింది.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరతారని నవంబర్ 12, 2022 న బ్యానర్ ఐటెమ్ గా విజయం పత్రిక ప్రచురితం చేసింది.. కానీ అప్పుడు ఆ వార్తలను చాలా మంది ఖండించారు. ఆ తరువాత జులై 4న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే తుమ్మల నాగేశ్వరరావు సెప్టెంబర్ 16న కాంగ్రెస్ పార్టీలో చేరతారు, పాలేరు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తారని సెప్టెంబర్ 5న విజయం పత్రిక కథనాన్ని ప్రచురితం చేసింది. ఈ విషయాన్ని కూడా కొందరు పరిగణంలోకి తీసుకోలేదు. ఎన్నో పత్రికలు ఆలస్యం అని రాశాయి.. ప్రధాన పత్రికలు సైతం ఆయన చేరికలపై ఊహాగాహాలు ప్రచురితం చేశాయి.. కానీ విజయం తెలుగు దినపత్రిక ముందే చెప్పిన విధంగా, ప్రచురితం చేసిన కథనాలు వాస్తవం అంటూ నిరూపించబడ్డాయి..



## జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా షేక్. యాసిన్

(ఖమ్మం-విజయంన్యూస్)

తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ సురభి ద్వివేది, రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశం మేరకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన షేక్. యాసిన్ని జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసి నియామకపత్రం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియామకం అయిన షేక్.యాసిన్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క కి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కీ, రాష్ట్ర , జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి, కి యడ్లపల్లి సంతోష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ నాయకత్వంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు అలాగే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తా అని పేర్కొన్నారు. ముఖ్యంగా రాజకీయంగా నా ఎదుగుదలకు తోడ్పటు అందిస్తున్న మా గౌవర అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినీ విక్రమార్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విజయభేరిలో ఖమ్మం సత్తా చాటుదాం...

**- సోనియమ్మకు నీరా'జనం' పలుకుదాం**

**- తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు**

**- పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమావేశం**

(ఖమ్మం-విజయంన్యూస్):

కేసీఆర్ పునాదులు కదిలించే విజయభేరికి భారీగా తరలివెళ్లి సోనియమ్మకు నీరా'జనం' పలికి ఖమ్మం సత్తా చాటుదామని తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ను అధికారంలోకి తేవడమే లక్ష్యంగా జరుగుతున్న సీడబ్ల్యూసీ సమావేశాల్లో భాగంగా ఈ నెల 17న హైదరాబాద్ లో నిర్వహించనున్న విజయభేరి భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ వస్తున్న సందర్భంలో సభకు భారీగా తరలివెళ్లి విజయవంతం చేయాలనే సద్దుదేశ్యంతో ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మువ్వా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం కోసం చారిత్రక డిక్లరేషన్స్ ప్రకటించనున్న సోనియమ్మ సభకు మనమందరం వేలాదిగా తరలి వెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సభకు ఒక్క రోజు ముందుగానే ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని నగరంలోని ఆయా డివిజన్లు, రఘునాథపాలెం మండలంలోని బాధ్యులకు సూచించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పతనానికి ఈ సభ పునాదిగా మారనుందని పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా సీఎం కేసీఆర్ పాలనపై ఇదే సభలో ఛార్జిషీట్లు విడుదల అవుతాయని తెలిపారు. సోనియాగాంధీ ప్రకటించే డిక్లరేషన్ అమలు గ్యారంటీ కార్డును ఇంటింటికి అందించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేసే పనులెంటో మనం వివరించాల్సిన అవసరం ఉందన్నారు. కావున నియోజకవర్గంలోని ప్రతీ కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త, అభిమాని ఈ సభకు రావాలని కోరారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు, ఎండీ ముస్తఫా, కొప్పెర ఉపేందర్, రామ్మూర్తి, తమ్మిన్ని నాగేశ్వరరావు, మియాభాయ్, ఇమామ్ భాయ్,



నగర ఓబీసీ సెల్ చైర్మన్ బాణాల లక్ష్మణ్, ఎంపీటీసీ అశోక్, కీసర పద్మజా రెడ్డి, కొంగర జ్యోతిర్మయి, రమాదేవి తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి అల్పాహార పథకం అద్భుతం:మంత్రి పువ్వాడ

**- రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 24 నుండి పథకం అమలు**

**- హర్షం వ్యక్తం చేస్తున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, బీఆర్ఎస్ శ్రేణులు**

**- ఈ పథకం 10వ తరగతి వరకు అమలు.. ప్రతి ఏడాది ఖజానాపై రూ.400 కోట్ల భారం**

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన సిఎం కేసీఆర్ సర్కారు మరో వినూత్న పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేస్తూ, విద్యార్థుల సంక్షేమానికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు విద్యార్థుల సంక్షేమం దిశగా మరో చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. దసరా కానుకగా, అక్టోబర్ 24 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో (1 నుంచి 10వ తరగతుల వరకు) చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు "ముఖ్యమంత్రి అల్పాహార పథకం" అందించాలని సిఎం కేసీఆర్ నిర్ణయించడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అల్పాహార పథకం ద్వారా విద్యార్థులకు చక్కని బోధనతో పాటు మంచి పోషకాహారం అందిచే దిశగా ప్రభుత్వం పథకాన్ని అమలు చేయనున్నదని మంత్రి పువ్వాడ పేర్కొన్నారు. విద్యార్థుల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించే సిఎం కేసీఆర్ ఖర్చుకు వెనకాడకుండా ఉన్నత పాఠశాల్లో కూడా బ్రేక్ ఫాస్టును అందచేయాలని నిర్ణయించడం చారిత్రాత్మకంగా అభివర్ణించారు. ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై ప్రతి ఏటా దాదాపు రూ.400 కోట్ల అద నపు భారం పడనున్నప్పటికి ఈ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించడం శుభ పరిణామం అని వ్యాఖ్యానించారు.

